కథానిక :

కూలీ

రచన : శ్రీ బలివాడ కాంతరావు

పాతికేళ్ళ క్రిందటి విషయం :—

మరుచటి యేడు పింఛను పుచ్చుకోడాని సిద్ధంగా వున్న ఓళ్ళబంట్రోతు అప్పన్నకుకి లేక లేక కొడుకు పుట్టాడు. ఆ సంతోషం యెన్నాళ్ళో లేదు. పిల్లాడికి నెల రోజులు నిండందే తల్లి చనిపోయింది.

చీకటిరాత్రులు. వాకిట వేసిన శెవందగ్గర తల మొత్తుకుంటుంటే యిరుగుపొరుగువాళ్లు గుమిగూడారు. అప్పుడే ఆ త్రోవన పోతున్న బంగారయ్య 'యీ శేతిరికాడ యేటిగోల' అని కర్ర ఆడిస్తూ మీసాలు త్రిప్పుకుంటూ వచ్చాడు. ఉన్న విషయం ఒకడు చెప్పాడు. కొంస్త త్రాగి వున్నాడేమో—'ఒరే ఆడదాని నాగ యేడస్తావెందిరా? యిదంతా బెమ్మరాత. మా అయ్య నాకు ఆకాసం యెక్కించినాడురా...అలాంటోడు పస్తే నాను యేడిసినానా...దానికి కొడుకిని నూసుకోనే అదుష్టం సేకపోనాడు...నేరా...నే...' అప్పన్నమీద చెయ్యి వేసి లాలించాడు.

అప్పన్న గోల తగ్గలేదు. గుడిసెనుంచి 'క్రీ' మన్న రోదనం వినిపిస్తోంది. చిరాకుగా లేచి పోయి గుడిసెలోనికి వెళ్ళాడు బంగారయ్య. కొడికట్టిన దీపపు దీనపు వెలుగులో నులక మంచంమీద నెలరోజులు నిండని గంగయ్య గోల పెడ్తున్నాడు. కడుపు అంటుకొనిపోయింది. జేనెడు పొడవుచుట్ట ముట్టించి గబగబ బయటికి వచ్చి 'సా యేం పని. యెదవ పని...అడికి నోరుందిరా సెప్పడానికి...' గంభీరంగా అనుకుంటూనే తన యింటివేపు వెళ్ళిపోయాడు.

'తాగినోడి సందవేఁ అది...' పెదిమలు విరుచుకున్నారు కొందరు. కొద్దిసేపట్లో పెళ్లం చెయ్యి పట్టుకొని గుడిసెలోనికి పోయాడు. బంగారయ్య. చేతిలోని పసిపిల్లని తీసుకుంటూ అన్నాడు 'ఇది సస్తే సచ్చినాది. మనకి పుట్టారునే...ఆడికి నేక నేక పుట్టాడు...యీడి కడుపు మాడిసినావంటే నిన్నేంసేస్తానో...నరికేత్తాను.'

ఆ మరుచటి రోజునుంచి 'ఒరే అప్పిగా' 'ఒరే బంగారం' అని ఒకరి నొకరుపిలుచుకొనేవారు. గంగయ్యకు రెండోయేడు నిండందే అప్పన్న పింఛను పుచ్చుకున్నాడు. అప్పుడే యింకో జిల్లాకి బదిలీమీద వెళ్లిపోతున్న సబుజడ్జి రాఘవేంద్రరావుగారు అప్పన్నను పట్టుబట్టి తీసుకపోయారు. నమ్మకమైన సేవకునిమీద పైకి కనుపించని భక్తి చూపించిన మహానుభావుడు యెదురుగా ఆ సేవకుడు కాదనలేకపోయాడు. ప్రపంచంలో చాలామంది కాలంతోపాటు గిరగిర తిరిగి పాతని యెలా మరచిపోతారో అలాగే అప్పన్నకూడా రాను రాను బంగారయ్యని మరిచేపోయాడు.

ఇప్పుడు పాతికేళ్లు దాటాక తిరిగి తిరిగి మళ్లీ ఆ వూర్లో కాలుపెట్టాడు అప్పన్న. తన శరీరం శుష్కించిందకానీ తన కళ్లకి మేడలూ మిద్దెలూ హెచ్చుగా కనిపించాయ్. అక్కడ వీచే గాలి, కాచే యెండ పడే వర్షం యేమార్పు జెందలేదు. అవే మళ్లీ పాతని జ్ఞాపకానికి తెచ్చాయ్—యీ అందంగా వున్న మేడలు కావు. కర్ర వూతతో ఆ వీధిలోనికి వెళ్లాడు. తిరిగి వచ్చాడు. పని కుర్రవాడి సహాయంతో మరుచటిరోజు వెళ్ళాడు. బంగారయ్య బ్రతికే వున్నాడు—ఆ గుడిసె అలాగనే వుంది—మనిషి కొంస్త బింకంగా వున్నా విచారంగా వున్నాడు. 'కడుపికి సాలక రేతిరీపగులు కష్టపడ్డాదిరా... జబ్బుతో సచ్చినాది...మీసాలుండి దానికి అన్నాయం సేసినానురా అప్పిగా. నాను కసాయోణ్ణిరా. 'అని గోలపెట్టాడు.' సేతకానోలు, కోపం వున్నోలంతా కసాయోలురా? దానికి కాలంవచ్చి అది యెలిపోనాది. వూరుకోరా అని దార్చాడు అప్పన్న.

౨

అప్పన్న ఆ వూరు వచ్చి రెండు నెలలు కావచ్చింది. రోజూ సాయంత్రం బంగారయ్య యింటికి వెళ్లటం మానలేదు. గుడిసెకు యెదురుగా వున్న కొగుచెట్టుదగ్గర యిద్దరూ కూర్చొని మాట్లాడుకొంటుంటే హాయిని పొందేది అప్పన్నే. ఆవేళ కొడుకు సాయంత్రంవరకు యింట్లో వుండటట్టి ఆలస్యంగా బంగారయ్య యింటికి వెళ్లాడు. ఎవరి మనసులోయైతే యీ పాతికేళ్లలో మార్పు లేదనుకున్నాడో వాడే కళ్లు నులుపుకుంటుంటే అప్పన్న స్తబ్ధుడయ్యాడు.

'ఏంరా బంగారం అలాగ?'

'కూతురునేసురా...సిన్నప్పుడు ఏడిసేడిసే సచ్చినాదా...మరి దేవుడిచ్చేసురా...కూతురుంతే...' కళ్లు ఒత్తుకుంటూ అన్నాడు బంగారయ్య.

'నీకేం నోటురా...కోడలు పక్కగా...'

'రావఁ రావఁ ఆలని అనలేంరా...ఆలు యిటూ అనలేరు...అటు అనలేరు...ఆడు యిలాంటి సిచ్చలు యేసినందుకు సావేన రాదురా...'

'తప్పురా...సావుని కోరతావా...పాపం!'

'పాపం! ఎవుడేసవాలరా—నా కొడుకేసు స్తాడరా...నా కూతురైతేనో'.

అప్పన్న గుటకలు మ్రింగుతున్నాడు. కొంతసేపటివరకు యెవరూ మాట్లాడలేదు 'కాల్చరా' అని అప్పన్న బంగారయ్య చేతికి చుట్ట యిచ్చాడు. ఇద్దరూ అప్పొగ బెట్టారు. నిశీథం వాళ్లు విడచిన పొగనే కాదు వాళ్ళ మనసులను కూడ కప్పి వేసినట్టుంది!

చుట్టపీక పారేస్తూ 'అప్పిగా యీ యేళ్రా అకర్రోజు. నాకొడుకు రేపట్నుంచి నిన్నింటికి రానియ్యొద్దన్నాడు.నన్నిల్లు కదలొద్దని సిచ్చేసినాడు. యీ కూలోడింటికి రామోకురా'

'బంగారం నిబ్బగా సెపతన్నావా?' ముడతలు పడ్డ ముసలిచర్మం మీది వెంట్రుకలు నిటారుగా నిలుచున్నయ్.

'నాను సచ్చినట్టు...'

'నాను కూకలేస్తాను.మనకి సిచ్చేసినోడు ఎంతటోడు...అంతా బగమంతుడి సేతిలో వుంతే'

'అప్పిగా' అని ఆగాడు బంగారయ్య. ముఖం ప్రక్కకు త్రిప్పి కొగు చెట్టు వేపు చూస్తూ 'పెపంచకంసంగతి నీకు తెనీదురా. ఆగవుర్నమెంటోలు నీకు నౌకిరీ ఏం సూసి యిచ్చినారో...ఏడమంతే ఏడస్తావు...అంతే' అని వూరుకున్నాడు.

ఆతృతతో యింకేం చెప్తాడో అని అప్పన్న చూస్తున్నాడు. నిమ్మళంగా మళ్ళీ చెప్పక పోతున్నాడు బంగారయ్య—' నివ్విప్పుడు నాకు అప్పిగాడివిగానీ పెపంచకానికి అప్పిగాడివిరా? నివ్వు అప్పుడు అద్దికుండిని గుడిసి యిప్పుడు మేడయినాదా? ఆ తిలంలోను నీ కొడుకుగోల యీ వూరోలెవరయినా యిన్నారా? యిప్పుడో—నీకొడుకు పోలీసోలమీదికి యినసపెక్టేరు. ఆ గంగడంటే యీ వూరోలే కాదు తాలూకా అంతా గజగజ లాడతావుంటే...గంగడు గొప్పోడవబట్టి వూరోలకి అనుకోడానికి మనమే దొరికినాంరా. యీ కూలోడు నిన్ను 'ఒరే అప్పిగా' అని పిలస్తంటే ఆడికి సిన్నతనం కాదరా...'

అప్పన్న నోరు ఆవులించాడు.

'అప్పిగా—నీ కొడుకు నీకెంతో నాకొడుకు నాకంతేరా...నిజంసెపతన్నాను...నీకొడుక్కి జడిసి యిదంతా సేసినాడురా...!

అప్పన్న యీ మాటలతో చలించిపోయి మెల్లిగా లేచాడు. కర్ర వూతచేసుకొని నిలపడి 'యీాలందరికీ ఆలగొడబలాదిలేసి మన గొడ వెందుకో. నోకంనోటిలో శనుందిరా'

'అప్పనా నివు గొప్పోడివిరా యిప్పుడు. గొప్పగా వుండటం నేర్సుకోవాల. ఒంటిలో బాగు నేకపోయినా యెందు కొస్తావు...పాతికేళ్లు మరిసిపోయినోడివి యిప్పుడు మరిసిపోనేవా? సానా రాత్రయినాది...యెలిపోరా—సుకంగా వుండు'

అప్పన్న ప్రక్కకు తిరిగాడు. 'సుకం సుకం' అంటూ వెకిలించాడు. రెండడుగులు ముందుకు వేసి 'సుకం. నా కొడుకుదగ్గర నాకు సుకం. యింటిలో కుక్కకంటే అద్దోనంరా దాన్ని ముద్దుగా పిలిసి ప్రక్కన పడుకోబెట్టుకుంటాడు. ఆడి యేసం, సెలాయింపు, గడింపు అయన్నీ... బంగారం యెలిపోతన్నానురా...' నడుస్తూనే 'రావఁ రావఁ యీ రోగం నన్ను యేగంగా తినేనా పోదు' మూలుక్కుంటూనే ముందుకు సాగిపోయాడు.

3

అప్పన్న యింట్లో కాలుపెట్టేసరికి సబిన్స్పెక్టరు గంగయ్య వురఫ్ గంగాధర్రావ్ వుగ్రరూపంలో తాండవిస్తున్నాడు. ఏమన్నా జబాబీయలేదు. చివరకు

'ఓళ్ళబంట్రోతై యెప్పుడో హీనంగా బ్రతికావని యిప్పుడూ హీనంగా బ్రతకాలా? ఆ పెధవ 'ఒరే అప్పిగా' అంటే సంతోషంగా నవ్వుతావ్' కొడుకన్న యీ మాటలకు జబాబీయకుండా వుండలేకపోయాడు.

'యీ యేళనించి మమ్మల్ని నవ్వనిచ్చావా? ఆడూ యేడ్సినాడు...నాయేడుపుకేం నే...!

హఠాత్తుగా మన్యను వెక్కిరింపుతో అడ్డొచ్చి 'యీయేళా ఆయేళా ఆడూ యీడూ—తిని ఒక మూల పడుకోక' హుంకరించాడు కొడుకు. ఆ గదంతా గిర్రున తిరుగుతున్నట్లు భ్రమపడ్డ అప్పన్న అలా కూర్చుండిపోయాడు.

గంగాధర్రావ్ పెళ్లాంవేపు చూసి చేతిని ఆడిస్తూ'యింకెందుకు ఆలస్యం! తిండి మానడులే. కడుపు నిండింది నీతు లెలా చెప్తాడు—బ్రతికేవాళ్లూ గడిస్తే చచ్చేవాళ్ళ కెందుకో' చిరాకు యీర్ష్యను వ్యక్తపరచే విధంగా వెళ్ళిపోయాడు వాకిటనున్న వాలుకుర్చీమీదకు.

కోడలు భోజనానికి పిలిచింది. అన్నం తింటున్నాడేగాని కళ్ళలో నీరు పొంగుతుంటే ఆ రాత్రి యేడవటానికి చాలదని కామోసు ముద్ద ముద్దకు నీరు త్రాగుతున్నాడు!

ఆ రాత్రి జడ్జీగారు జ్ఞాపకం వచ్చారు. కొడుకునకు తనలాగే ఒక బంట్రోతుపని యిప్పించమంటే అలా పనికిరాదని చదివించారు. తన కొడుకు పెద్దవుద్యోగం చేస్తే జడ్జిగారి తండ్రిలా తను సుఖించవచ్చునని చెప్పారు. 'నిజవేఁ బాబో పదవులు మనిషిని పెరుపుతాయా? సెరపవు' అని ధీమాగా ఆనాడు తను అన్న మాటలు పచ్చి అబద్ధంగా తోచాయ్. ఇద్దరూ ఒక చన్నపాలు త్రాగినా తన కొడుకుకంటే బంగారయ్య కొడుకు చాలా నయం. ఇంత భరించలేని మాటలు అనడు.

యీ యేడుపు ఆ రాత్రిమొదలుకొని అలా తనలో మూలుగుతోనే వుంది. ఇల్లు కదలలేదు. కొడుకన్నట్లు ఒక మూల మంచంమీద పడుకుంటున్నాడుగాని తినలేకపోతున్నాడు. తను బంట్రోతుపని చేసుకున్న రోజుల్లో త్రాగిన గంజీ, జడ్జీగారికింద సేవకుడనిపించుకొని తిన్న తిండీ జ్ఞాపకానికి వచ్చి కోడలు యెదురుగా పెట్టిన అన్నం విషం అనిపిస్తోంది!

ఇప్పుడు మనిషి మనిషనుకొని గడించాలరా అని కొడుకునకు నీతులు చెప్పే పరిస్థితిలో లేడు. మనుమరాలి క్రొత్తమాటలతో పొంగిపోలేదు. కోడలి ఆదరణలో సౌఖ్యం లేదు. అశాంతిలో భ్రాంతి, అలసటలో ఆవేశం. కన్నీటితో సంతృప్తి లేదు. మంచంపట్టిన అప్పన్న, కొడుకు కనిపించగానే గుండెపట్టుకొని 'పోలీసు...... పోలీసువేషీయే యేసినాడు...! అనుకొనేవాడు.

౪

క్లబ్బునుంచి వచ్చిన గంగాధర్రావు దుస్తులు మార్చుకుంటుంటే భార్య వీధితలుపును అనుకొని వీధిలోనికి చూస్తోంది. ప్రక్కగదిలోనించి మూలుగు స్పష్టంగా వినిపిస్తోంది.

'రాములూ' అని కేక వేసాడు సబిన్స్పెక్టరు.

కొంస్త పనిమీద పంపించాను. వస్తాడు. డాక్టరుగారు వచ్చి వెళ్లాలి. మీ రొకసారి.... భార్య సమాధానం చెప్తుంటే రాములు 'గబగ' వస్తూనే అన్నాడు. 'అమ్మా! అమ్మా! 'యినసపెక్టరైతే నాకేమ్మరా...ఆడితో రానన్నానని సెప్పరా'...గసురుతూనే సెప్పాడమ్మా. ఆడి తలతిరుగుడు...బాబుగార్ని సీపురుపుల్లలా సూసాడు'

'ఎవ్రడా వాడు' హుంకరించాడు సబిన్స్పెక్టరు. రాములు గతుకుమని 'ఆ ముసలి కూలోడు బాబూ. పెద్దబాబుగారు యెళ్లేవోరు'

ముక్కుమీద కోపం ముంచుకొచ్చింది. చేతిలో లాఠీ పట్టుకొని గుమ్మందగ్గరకు నడచాడు.

'వాడికోసం పలవరిస్తుంటే పంపించాను. మీ కెలాగైనా తీసుకొస్తే బాగుంటుంది.' భార్య అన్నమాటలు సరిగ్గా వినిపించుకోనట్లే వెళ్ళిపోయాడు.

వాకిట చుట్ట కాలుస్తూ బంగారయ్య కూర్చొనివున్నాడు. ముగ్గురుపోలీసులసహా

(21-వ పేజీ చూడుడు)

15 సంవత్సరములకు పైబడి

I.T.L.

ఐ. టి. ఎల్. తయారీలు

వైద్యులచే వరుస తప్పక సలహా యివ్వబడుతున్నవి. నమ్మకానికి, గరిష్ఠ గుణాలకు ఖ్యాతిగడించినవి.

1. మాల్ట్ ఎక్స్ట్రాక్ట్— కాడ్ లివర్ ఆయిల్ చేరినది
2. గ్రైప్ సిరప్
3. ఇటియాల్
4. జెకోరాల్
5. రెటికులిన్
6. సెడటిన్
7. విటొపెర్రిన్
8. గ్లుకోనేట్ డి
9. విటొమాల్ట్
10. హైపర్ - డి కాడ్ లివర్ ఆయిల్

తయారించువారు:
ది మైసూరు ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్, మల్లేశ్వరం, బెంగుళూరు.

విక్రయ ప్రతినిధులు: బెస్ట్ & కంపెనీ, లిమిటెడ్, పోస్ట్ బాక్స్ నెం. 68, మదరాసు.

82 2476

మనరాష్ట్రం, మనదేశం

(9-వ పేజీ తరవాయి)

ట్లీకు రావచ్చు. ఆవిషయంజోస్యంతో మనకు పనిలేదు.

వచ్చినపుడు రాష్ట్రాన్ని దక్షతతో నడపడానికి ఆర్థికసంపదాభివృద్ధిమార్గాలను ఇప్పటి నుంచి ప్రతిఆంధ్రుడూ ఆలోచించవలెను.

ఆంధ్రరాష్ట్ర ఆర్థికబలం :

ఆ తరువాత శ్రీ గోపాలరెడ్డిగారు ఆంధ్రరాష్ట్ర ఆయవ్యయాలగురించిన ఈ క్రింది వివరాలను ఆంధ్రపత్రికకు ఇచ్చారు. ఇవి 1947-48 ఆయవ్యయాలపట్టీఆధారంపైన తయారు చెయ్యబడినవి.

1947-48

	జమ లక్షలలో	ఖర్చు లక్షలలో	జనాభా లక్షలలో
1 విశాఖ	225.34	117.91	38 46
2 తూ॥ గోదావరి	246.60	104 22	21.62
3 ప॥ గోదావరి	168.88	61.36	13.80
4 కృష్ణా	192.97	99 62	14 44
5 గుంటూరు	176.03	138 29	22 77
6 నెల్లూరు	79.74	103 20	16 17
పై ఆరూ	1089.56	624.60	127 26
7 కడప	44.90	69 48	10 57
8 అనంతపురం	46.02	72 62	11.72
9 బళ్లారి	59.06	85.39	10 51
10 కర్నూలు	58.85	77.03	11 46
11 చిత్తూరు	45.09	80.24	16 32
పై ఐదూ	253 92	384 76	60 58
పై పదకొండూ	1343 48	1009.36	187.84
12 ఉ॥ ఆర్కాటు	109 77	145 12	[illegible] 77
13 చెంగల్పట్టు	150.33	136.38	18 24
14 ద॥ ఆర్కాటు	214.37	141.36	26 09
15 తంజావూరు	220 96	130.77	25 63
16 తిరుచిరాపల్లి	158. 28	140.92	21 94
17 మధుర	195 48	145 76	24 47
18 రామనాథపురం	115 25	100 64	19 80
19 తిరునల్వేలి	196 43	145.12	22 44
20 కోయంబత్తూరు	193 87	190 54	28 10
21 నీలగిరులు	40.30	64 03	2 10
22 సేలం	115 04	122 87	28 69
పై పదకొండూ	1710.08	1463 91	243 27
పై 22 జిల్లాలు	3053.56	2473 27	431 11

మద్రాసు రాజధాని 25 జిల్లాలలోను దక్షిణ కన్నడ, మలబారు, మద్రాసు జిలాలు మూడింటినీ వదలగా, మిగిలిన 22 జిల్లాలలోను ఆదాయము రూ 3053 56 లక్షలు. ఖర్చు 2473.27 లక్షలు అనగా తెలుగుజిల్లాలు 11, తమిళజిల్లాలు 11 మొత్తం 22 జిల్లాలలోను 80% ఖర్చవుతున్నది.

తమిళజిల్లాలు 11 నుంచీ ఆదాయము రూ 1710 08 లక్షలు ఖర్చు రూ 1463 91 లక్షలు అనగా ఖర్చు 86%.

తెనుగుజిల్లాలు 11 నుంచీ ఆదాయము రూ 1343.48 లక్షలు ఖర్చు రు. 1009 36 లక్షలు అనగా ఆదాయంలో వ్యయం 75%.

ప్రత్యేకము 11 తెనుగుజిల్లాలలోను ఉత్తరసర్కారు లనబడు ఆరుజిలాల కున్న ఆదాయము 1089.56 లక్షలు ఖర్చు 624.60 లక్షలు అనగా వ్యయము, 60%.

రాయలసీమ

రాయలసీమ అనబడు 5 జిల్లాలమీదనూ ఆదాయము రూ 253 92 లక్షలు, వ్యయము రూ 384.76 లక్షలు అనగా వ్యయము 151%. ఆదాయపు అంకెలలో 1947-48 సంవత్సర మధ్యములో గుంటూరు, నెల్లూరుజిల్లాలలో మద్యనిషేధము అమలుపరచబడిన సంగతి జ్ఞాపకముంచుకొనవలెను. అప్పటికే రాయలసీమలో మద్యనిషేధము అమలులో ఉన్నది. తమిళజిల్లాలలో గూడా సంవత్సరమధ్యములో కొన్నిటియందు అమలు పరచబడెను.

ఉత్తర సర్కారులలో నెల్లూరు లోటుజిల్లా. రాయలసీమజిల్లాలు అన్నియూ లోటుజిల్లాలే. తమిళజిల్లాలలో ఉత్తరార్కాడు, సేలం, నీలగిరులు లోటుజిల్లాలు. మొత్తము తమిళ తెలుగుజిల్లాలు 22 నుండి వచ్చు ఆదాయములో 31% తెనుగు జిల్లాలమీదను 48% తమిళజిల్లాలమీదను వెచ్చింపబడుచున్నది.

దక్షిణ కన్నడ జిల్లా ఆదాయం రూ 109.43 లక్షలు వ్యయము 86 47 లక్షలు. మలబారు ఆదాయం 237 94 లక్షలు వ్యయము 284 44 లక్షలు.

[సీతారాం]

కులాసా కబుర్లు

(20-వ పేజీ తరువాయి)

గోంగూర వాడైనా రాష్ట్రపతి ఎన్నికల సందర్భంలో గోంగూరను కావేరిలోనో గంగ ... గయలోనో విసవటం జరిగింది. దరిమిలా ... పట్నం విషయంలో తెలుగువాళ్లకు ... ంత దూరం కావటం సంభవించింది.

... మొత్తంమీద పట్టాభి సీతా రామయ్య పంతులుగారికి క్లిష్టసమస్య ఏర్పడ్డది. విడూ అంటే పాముకు కోపం, కరూ అంటే కప్పకు కోపం. ఏక్ దో తీన్ చార్ ఎంత చేస్తివే అని చాలా సేపు పంతులుగారు విచారించారు. ఏదో నిర్ణయం చేయక తప్పదు. ఆటే కాలయాపనకు అవకాశం లేదు. ఏదైనా సలహా ఇస్తాడేమోనని కళావెంకటరావుగారి వంకకు చూశాడు రాష్ట్రపతి. అట్లా చూస్తాడని ఎరిగి సందున్న కాబోలు కాంగ్రెస్ కార్యదర్శి ఏదో ముంచుకుపోయినట్లు ఆఫీసుఫైళ్ల చాటున ముఖం దాచుకు కూర్చున్నాడు.

డాక్టరుగారు యుగంధరుడికి ఉపాయంలో ఎక్కడా తీసిపోరు. నొప్పించక తానొవ్వక తప్పించుక వ్యవహరిస్తేనేగాని గొడవ తప్పదని గ్రహించారు. బందరులో గద్దెమీద కూర్చుని తీర్పు చెప్పిన పంచాయితీలు జ్ఞాపకానికి వచ్చినవి. ఒక్క చిరునవ్వు నవ్వారు.

"ఇటువంటి ప్రధానాంశాన్ని నా కాస్టింగ్ ఓటుతో నిర్ణయించటం భావ్యం కాదని నేను తలుస్తున్నాను. అందువల్ల ఈ విషయాన్ని పార్టీ నిబంధనలతో ప్రమేయం లేకుండా వ్యక్తిగతంగా నిర్ణయించవలసినదని కోరుతున్నాను. రాజ్యాంగపరిషత్‌లోనే ఎవరికి తోచినట్లు వారు ఓటుచేసి నిర్ణయించవచ్చు. నేటికి సభ చాలించడమైనది;" అన్నారు. అందరూ చప్పట్లు కొట్టారు. బతికి బయట పడ్డానురా భగవంతుడా అని డాక్టరు పట్టాభిగారు ఒక్క నిట్టూర్పు విడిచారు. ఎవరింటికి వాళ్లు వెళ్లారు.

తరువాత కథ రాజ్యాంగపరిషత్‌లో చూసి ఆనందింతాం.

కూలీ

(11-వ పేజీ తరువాయి)

తంగా గంగాధర్రావు గంభీరంగా వచ్చాడు. కోడలిని కేకవేసి గోనె అందుకొని వాకిటపరచి 'మా బాబులు సాలాకాలానికి వచ్చినారు. కూసోండి' అంటూ అతివినయంగా గౌరవించాడు.

ఎదురుగా నిల్చొని రెండు చేతులతో లాఠీ పట్టుకొని 'ఏంటిరా పేలావు కుర్రాడితో' కర్కశస్వరంతో అన్నాడు సబిన్సపెక్టరు.

జవాబీయక ఆ చీకటిలో సబిన్సపెక్టరు ముఖంవేపు దీక్షగాచూస్తున్నాడు బంగారయ్య.

'వెధవా...నిన్నేరా'

ఎగాదిగా ఒకసారిమూసి మెల్లగా అన్నాడు. 'నా కొడుకు గుడిసె కదలొద్దన్నాడు. కదిలితే సంపేస్తనన్నాడు కడుపుకి తిండి...ఒంటికిబట్ట యిస్తున్న నా కొడుక్కన్న యినస్పెక్టేరు యెచ్చా—!

యిప్పుడు నలుగురూ పేలుతున్న అహంభావమైన వాగుడు వినిపించుకోకుండా ఆ గంగడి వేపు ఆశ్చర్యంగా చూస్తునే వుబికే వుత్సాహంతో వణికిపోతూ కుడిచేతిని సబిన్సపెక్టరు చెంపమీదికి పోనిచ్చాడు ఆ చీకట్లో.

ఒక్కసారిగా బంగారయ్యమీద నలుగురి చేతులు పడ్డాయ్. అప్పుడే వస్తున్న కొడుకు గొంతుకకూడ కలిసింది—'యెదవనాయన. యెవ్వాతిగ్గూ నేకండా బాబునే...సంపండి.'

బంగారంచేతులు బంధింపబడ్డాయ్. బలవంతాన యినస్పెక్టరుగారింటికి తీసుకపోయారు. అప్పన్న మంచంకెగ్గర నిలబెట్టారు. అప్పన్న తేరి జూడటంలో అలా మంచంమీద కూర్చుండిపోయాడు.

అప్పన్న లేవాలని ప్రయత్నించాడు. కాని లాభం లేకపోయింది. ముఖం దించుకొని వున్న బంగారయ్యవేపు చూసాడు. హీనస్వరంతో అన్నాడు. బంగారం...ఏడస్తన్నావురా...... కూతురు నేవనేకదా...నా కొడుకు...నీకూతుర్ని ...సంపాడు. ఆ పాలన్నీ...యీడే తాగేసినాడురా...సెమించరా'

బంగారయ్యశరీరం జలదరించింది. గొంతుకలో కంపనం బయులుదేరింది. 'ఒరే అప్పి—' అన్నాడేగానీ కళ్లు మూసుకున్నాడు. అప్పన్న కార్చే కన్నీటిని చూడకుండానే జారే కన్నీటితో 'సిన్నప్పుడు మన్ను తిన్నాడని పాలు తాగుతున్నోడి బుగ్గమీద సిన్న తెంపతేస్తే 'కయ్' మన్నాడెరా...ఆ గంగడే అనుకోని బుగ్గమీద సెయ్యేస్తే దుమ్ము విరగొట్టాడురా... నా కొడుకు నన్నే తిట్టాడరా...నా కూతురైతేనో యేడిసి అడ్డుకోగురా...'

యీ మాటలు వినగలిగిన అప్పన్న జబాబు మాటలద్వారా యీయలేకపోయాడుగాని పెద్ద పెట్టున యేడ్చుకుంటున్నాడు.

ఏడుస్తున్న అప్పన్నను జూచి 'సా...యేడమాకురా యెర్రోడా...పెళ్లం సచ్చిన్నాడు అలానే యేడ్చేవావ్...ముసిలోడివి యిప్పుడూ అంతే...సా...యేడమాకురా...నివ్వేడిస్తే నాను సచ్చినట్టు...సా...అదేంటిరా నాను సస్తే నామీదపడి యేడస్తావురా ఆడదానినాగ... ఏడమాకురా...కోపం వస్తే కసాయోడికన్నా అధ్వానం...వూరుకోరా అప్పిగా...'

అప్పన్న గొంతుక మెల్లగా పెగిలింది...

'నివు...కాదరా...కసాయోడివి...బం... గా...రం...నివు...సావొద్దు...నాను పడి యేడొద్దు...నా మీద పడి...యేడమాకురా... నన్నూ...నా కొడుకుని...తి...ట్టు...కో...నిపో...రా...ఎలి...పో...రా...బం...గా... రం...బం.......'

'ఏంమాట సెప్పినావురా...నీకొడుకోటీ నా కొడుకోటా! తెలిసో తెలీకో తప్పు సేసినాడు. తిడతానా! తప్పని మనలాంటి తెలిసినోలు సెప్పొద్దూ...నిన్నగోడు...నె గ రా... నే... నీకేం రోగం... నే...'

అప్పన్న లేవలేగుగాని అప్పన్నమీద పడి యేడ్చే కోడలివేపు మూస్తూ తనమీగే ఎవరో పడి ఏడుస్తున్నట్లు భ్రమపడ్డాడు బంగారయ్య... ఒకకూలీ.

సమితి

(8-వ పేజీ తరువాయి)

యాన్ని కాశికావృత్తిలోని - "దేవదత్తో గ్రామణీ రేషాంత ఇమే దేవదత్తకాః."5.3.112. ఈ పంక్తి వ్యక్తీకరిస్తోంది.

కేంద్రశాసనసభ ఒక యుద్ధాన్ని ప్రకటించేందుకైనా, ఎదిరిపక్షంతో సంధి చేసుకొనేందుకైనా, గ్రామపరిషత్తుల అనుమతులను బడయగలగాలి. ఈ విషయము తైత్తిరీయ సంహితలోని *ii* 1-8-4. పంక్తిని మాస్తే బాగా బోధపడుతుంది. ప్రజాప్రభుత్వ సంస్థఅయిన ఆసమితి నిర్మాణానికి ఆ రోజులలో కేవలం గ్రామాలే ముఖ్యమైన పునాదులనే సారాంశం ఒకటి ఇప్పుడు వ్యక్తమయింది.

దేశానికి పల్లెటూళ్లు అనేవి ఎంత ఆయువుపట్టో ఇప్పుడు బాగా వ్యక్తమయింది. ఇందు చేతనే గాంధిమహాత్ముడు గ్రామపునరుద్ధరణ కావాలంటూ బల్లగుద్ది చెప్తూ ఉండేవాడు. ఏవిధమైన బాలారిష్టాల్నీ గండాల్నీ చూడకుండా సంపూర్ణారోగ్యంతో శతాబ్దాలుకాలదీ నిరాఘాటంగా సంచరించగలిగింది ఈ సమితి భరతఖండంలో. అంటే వేదయుగమంతా నిరాక్షేపంగా ప్రకాశించిందని దీని అర్థము. ఎంత దీర్ఘాయుర్దాయమో !

ఈ సమితి ప్రజాపతి కూతురని వ్యవహరింపబడుతూ ఉండేది. ఇపుడిక, ఆయనకెంత పూర్ణాయువో ఈవిడకుకూడా అంత పూర్ణాయువే అని పాఠకులు నిశ్శంకగా నిశ్చయించుకొనవచ్చును.

జాతక కథల యుగారంభంనాటికి, అనగా క్రీస్తునకుపూర్వము 600 సం॥లనాటికి సమితి విశ్రాంతిగృహానికి చేరుకొన్నట్లుగా దాఖలాలు కనిపిస్తున్నాయి.

నాకబలి

(5-వ పేజీ తరువాయి)

"ప్రభా ! నువ్వు వెళ్లిపొమ్మన్నప్పుడు వెళ్లితే నీ స్థితిని ఇంత రసాభాసగా చేసేవాడిని కానేమో ?"

ప్రభావతి దీనంగా చిరునవ్వు నవ్వింది. "ఇప్పుడు విచారిస్తున్నావా ! పోనీ ఇప్పుడైనా నీ పరిస్థితి విషమించకముందే వెళ్లిపో !"

చిరుకోపమూ, చిరువిచారమూ అలముకొన్న కంఠంతో అన్నాడు. "ప్రభా నా విషయమే ఆలోచిస్తూన్నానా !"

అతని మెడచుట్టూ చేతులు గీలించి, అతని జుట్టులో వేళ్లు పోనిచ్చి, చిక్కుదీస్తున్నట్టుగా గీరుతూ—

"కాదు రాఘవా ! అందుకే నా విచారం. నీ స్వార్థం సరిగా చూసుకొనే జాగ్రత్త నీకు లేదు. అందుకనే నాకు బాధా విచారమూను."

"నా స్వార్థలోభంవల్లనే కదా ఈనాడు నిన్నీ దుస్థితిలోకి తెచ్చాను." అని తల వాల్చాడు.

"పిచ్చివాడా నా దుస్థితి నువ్వు తెచ్చింది కాదు. నాకు నేను తెచ్చుకొందే. నువ్వు నిమిత్తమాత్రుడవే అయ్యావు."

"అంతేనా !"— ముగం తిప్పే అంటున్నాడు.

ఆ మాట అన్నిటికన్నా జాలిగా వినబడింది ప్రభావతికి. ముగం తనవైపు తిప్పుకొంది కాదని క్రియారూపంగా ప్రత్యుత్తర మిచ్చింది.